ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
గురువారం 18 ఏప్రిల్ 2024 పేజీలు 8

# నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి




## పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, సీ.పీ వెల్లడి

### నిబంధనలను తు.చ తప్పక పాటించాలని సూచన

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** :నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి ఈ నెల 18 న నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదే రోజు నుండి నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతున్న సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్, సీ.పీలు బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వెలువడుతుందని, ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన (కలెక్టర్) ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. సెలవు దినాలు మినహాయించి, మిగతా పని దినాలలో ఈ నెల 18 నుండి 25 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11:00 గంటల నుండి

మిగతా 2లో..

## కాంగ్రెస్ బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి ఓట్ల దండుకునేలా చూస్తున్నార

### ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** బుధవారం జిల్లా కేంద్రంలోని బీ అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... ముందుగా జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలందరికీ నా తరపున శుభాకాంక్షలు తెలిపారు.. ఏదైతే నిన్న సిఎం రుణమాఫీ పై చెప్పిన మాటలపై రేవంత్ రెడ్డి... ఇంకెన్ని అబద్ధాలు చెప్తావ్... 15 తారీకు అంటావ్.. ప్రభుత్వం ఏర్పడంగనే రుణమాఫీ చేస్తానన్నావు.. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 130

మిగతా 2లో..

## కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత ఎన్నికల్లో మాదిగల సత్తా చూపిస్తాం

### మైలారం బాలుమాజీ జిల్లా అధ్యక్షులుఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** ఆర్మూర్ నియోజకవర్గం: ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి మైలారం బాలు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారిపై పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుంచి మాదిగలకు ప్రాధాన్యత కల్పించడంలో పూర్తిగా విఫలమైందని పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వుడు స్థానాలలో ఒక్క టికెట్ మాదిగలు

మిగతా 2లో..

## ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:**



నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగెనవర్, ఐ.పి.యస్., నిజామాబాద్ పట్టణ కేంద్రంలో గల ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగిందిలి. ఈ సందర్భంగా పూలాంగ్ చౌరస్తా, నిఖిల్ సాయి చౌరస్తా, కోర్టు చౌరస్తా, బైపాస్ రోడ్డు చౌరస్తా, క్రిష్ణ మందిర్ చౌరస్తా మొదలగు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఏ వైపు నుండి భారీ వాహనాలు వస్తుంటాయి, ఏ వైపు నుండి ఎక్కువగా వాహనాదారులు వస్తుంటారు ట్రాఫిక్

మిగతా 2లో..

# కాంగ్రెస్ బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి ఓట్లు దండుకునేలా చూస్తున్నార

(మొదటిపేజీ తరువాయి..)

రోజులు గడుస్తున్న రుణమాఫీ లేదు... మళ్లీ ఆగస్టు 15.. చేస్తానని మల్లోసారి అబద్ధం ప్రచార మోసపూరిత మాటలు.. చెప్తున్నాడు.. ఈ యొక్క మోసపూరిత మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు...కాంగ్రెస్ బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి ఓట్లు దండుకునేలా చూస్తున్నారు వారి మోసపూరిత మాటలు నమ్మకండని బీ ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.

దేశంలో ఎక్కడా లేదు.. ఒకే కుటుంబంలో ఇద్దరు ఎంపీలు ఉండటం... జిల్లా ప్రజలకు చేసింది శూన్యం... ఐదు సంవత్సరాలు సమయాన్ని వృధా చేసిన ఎంపి అరవింద్ మరియు అతని తండ్రి... ఇలాంటి వ్యక్తులకు.. ఎంపీ ఎలక్షన్లో.. మోడీని అడ్డం పెట్టుకొని.. ఓట్లు దండుకోవడానికి ప్రచారం చేస్తున్నాడు కావున ప్రజలారా ఇప్పుడు వచ్చే ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్పాలి అని అన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రజలు కాంగ్రెస్ బిజెపిలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రెండు పార్టీలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైనదని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎక్కడి నుండైనా గెలిచి వచ్చిన వ్యక్తిని 40 సంవత్సరాల రాజకీయ సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తిని ... ప్రజలు 40 సంవత్సరాలు నుండి నన్ను ఆదరిస్తున్నారు కాబట్టే రాజకీయంలో రాణిస్తున్నాను.. ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో నిజామాబాద్ ప్రజలు ఆదరిస్తారని. టిఆర్ఎస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆయన ఆశిస్తున్నారు అని తెలిపారు.

ఈసారి ఎంపీ ఎలక్షన్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే.. నిజామాబాద్ రూపు రేఖల్ని మార్చేస్తా.. పార్లమెంట్లో కొట్లాడి.. నిజామాబాద్ జిల్లాకు నిధులు తీసుకువస్తా... ఏదైతే ఆర్మూర్లో ఎమ్మెల్యే ఉన్నప్పుడు ప్రతిపక్షంలో కొట్లాడి ఆర్మూర్ కు లిఫ్ట్ ఇరిగేషన్.. బైపాస్ రోడ్లు.. హైవే బ్రిడ్జిలు.. తీసుకొచ్చిన ఘనత నాకు ఉందని ఆయన గుర్తు చేశారు. అదే పోరాటం అదే స్ఫూర్తి నాలో ఇంకా ఉందని ఆయన గుర్తు చేశారు. కావున వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి సేవకుడిగా పని చేస్తా నిజాంబాద్ లో ఏవైతే పెండింగ్ లో ఉన్న పనులన్నీ తొందరగా కంప్లీట్ చేస్తాను అని ఆయన పేర్కొన్నారు. ఈనెల 19 తారీఖున మధ్యాహ్నం 12 గంటల ఐదు నిమిషాలకు కలెక్టరేట్ ఆఫీస్ లో నామినేషన్ దాఖలు చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఆర్థిక శాఖ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరుకానున్నారు అని పేర్కొన్నారు. కావున ఈ యొక్క కార్యక్రమానికి ఏడు నియోజకవర్గాల నుండి మున్సిపల్ చైర్మన్లు జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్ గారు, నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి గారు, జిల్లా యువ నాయకులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ గారు, గోపి, సుజిత్, సర్పరాజ్, ఠాగూర్, జిల్లా ముఖ్య నాయకులు ఇందల్వాయి మండలం ముఖ్య నాయకులు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం చెందిన వివిధ నాయకులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్

(మొదటిపేజీ తరువాయి..)



సిగ్నల్స్ సమయాన్ని ఏ మొత్తంలో టైమ్ ను ఏర్పాటు చేయాలి అని క్షుణ్ణంగా పర్యవేక్షించి , తదుపరి వాటి నియంత్రణ కోసం తీసుకోవల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎ.సి.పి శ్రీ నారాయణ, ట్రాఫిక్ సి.ఐ శ్రీ వి.వెంకటనారాయణ తదితరులు గలరు.

# నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి..)

మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంభించాల్సిన విధానాల గురించి కలెక్టర్ వివరిస్తూ, నామినేషన్ ఫారం -2ఏ ను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుండి ఉచితంగా పొందవచ్చని సూచించారు. నిర్ణీత గడువు లోపు రిటర్నింగ్ అధికారి ఛాంబర్ వద్దకు చేరుకున్న వారి నామినేషన్ ఫారాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థులు రూ. 25 వేలు, ఎస్సీ,ఎస్టీ కేటగిరీలకు చెందిన వారైతే రూ. 12500 లను సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో జమ చేయాల్సి ఉంటుందన్నారు.

ఈ మొత్తాన్ని నగదు రూపేణా, లేదా చలానా రూపంలో చెల్లించవచ్చని, చెక్కులు అంగీకరించబడవని సూచించారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే నియోజకవర్గంలోని ఎవరైనా ఒక ఓటరు నామినేషన్ ను ప్రతిపాదించాలని, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే వారికి, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ఓటర్లు అభ్యర్థి నామినేషన్ ను ప్రతిపాదించాల్సి ఉంటుందని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానం నుండి పోటీ చేసే అభ్యర్థులు వేరే పార్లమెంటు సెగ్మెంట్ కు చెందిన వారైన పక్షంలో తప్పనిసరిగా వారి అసెంబ్లీ సెగ్మెంట్ ఈ.ఆర్.ఓ నుండి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. రిజిస్టర్డ్, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ ఫారంలోని పార్ట్-3 లో 'సి' కాలం ఎదురుగా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తులలో ఏవైనా మూడు గుర్తులను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేస్తూ వాటి వివరాలు పొందుపర్చాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలని, దీని ద్వారానే ఎన్నికల వ్యయానికి సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తూ పక్కాగా రికార్డులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు గరిష్టంగా రూ. 95 లక్షల వరకు ఎన్నికలలో ఖర్చు చేయవచ్చని, సంబంధిత బ్యాంకు అకౌంట్ లావాదేవీల ఆధారంగానే అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. రూ. పది వేల వరకు నగదు లావాదేవీలు జరుపవచ్చని, అంతకంటే ఎక్కువ మొత్తంతో కూడిన వాటిని



డిజిటల్ చెల్లింపుల (చెక్కు, డీ.డీ, ఆర్.టి.జీ.ఎస్, నెఫ్ట్) రూపంలో జరపాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థి, లేదా ప్రతిపాదించిన వ్యక్తి స్వయంగా హాజరై నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఈ నెల 25 వ తేదీ లోపు ఆర్.ఓ సమక్షంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో ఎవరైనా అభ్యర్థులు ప్రభుత్వ క్వార్టర్లలో ఉన్నట్లయితే, నీటి బిల్లులు, కరెంటు బిల్లులు వంటివి బకాయిలు లేవని నో డ్యూ సర్టిఫికెట్ జతపర్చాలని సూచించారు. నామినేషన్ సమర్పించే ముందు అన్ని అంశాలను క్షుణ్ణంగా సరి చూసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థులకు సహాయపడేందుకు ఆర్.ఓ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రస్తుతం 1701573 మంది ఓటర్లు ఉన్నారని, కొత్త ఓటర్ల నమోదు కోసం దాఖలైన దరఖాస్తులను ఈ నెల 25 వరకు పరిశీలించి జాబితాలో అర్హులైన వారి పేర్లను చేర్చడం జరుగుతుందని, దీంతో పోలింగ్ నాటికి ఓటర్ల సంఖ్య మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పార్లమెంటు సెగ్మెంట్ లోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల 936 ప్రాంతాలలో మొత్తం 1807 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు 9874, దివ్యంగ ఓటర్లు 41181 కలుపుకుని మొత్తం 51055 మంది ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజులలోపు, అంటే ఏప్రిల్ 22 వ తేదీ లోపు 12-డి ఫారం భర్తీ చేసి బి.ఎల్.ఒ.లకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముందస్తుగానే వారికి బీఎల్ఓ ల ద్వారా 12 - డీ ఫారంలు అందజేశామన్నారు. ఎన్నికల విధుల్లో 7769 మంది సిబ్బంది పాల్గొంటారని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలతో పాటు, ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ నాటికి క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల సంఖ్య పెరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు మొత్తం 22 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. తనిఖీలలో ఇప్పటివరకు రూ. 3304837 నగదుతో పాటు రూ. 2800000 విలువ చేసే ఆభరణాలు ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తారని, తగిన ఆధారాలు సమర్పించినట్లయితే గ్రీవెన్స్ కమిటీ వాటిని పరిశీలించి నగదు విడుదల చేస్తోందని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సీ.సీ, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించామని అన్నారు. పోలింగ్ సిబ్బంది నియామకం పూర్తయ్యిందని, వారికి ఇప్పటికే ఏప్రిల్ 1, 2 తేదీలలో మొదటి దశ శిక్షణ తరగతులను పూర్తి చేశామన్నారు.

కాగా, నామినేషన్ల దాఖలు సందర్భంగా నిర్వహించే ర్యాలీలకు సువిధ ద్వారా ముందస్తుగానే దరఖాస్తులు చేసుకుని అనుమతి పొందాలని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సూచించారు. ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంతో పాటు పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని, నలుగురి కంటే ఎక్కువ సంఖ్యలో ఒకే చోట గుమిగూడి ఉండకూడదని తెలిపారు. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతించడం జరుగుతుందని, మిగతా అందరిని కలెక్టరేట్ మెయిన్ గేట్ నుండి 200 మీటర్ల దూరం వరకే అనుమతి ఉందని స్పష్టం చేశారు. ఎన్నికలను పురస్కరించుకుని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 1900 మంది పాత నేరస్థులను బైండోవర్ చేశామని, భద్రతా కారణాలతో బ్యాంకులను మినహాయించి, మిగిలిన వారందరి వద్ద లైసెన్సులు కలిగి ఉన్న ఆయుధాలను డిపాజిట్ చేయించామని వివరించారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా ప్రతి ఒక్కరు ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత ఎన్నికల్లో మాదిగల సత్తా చూపిస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

కేటాయించలేదని ప్రశ్నిస్తే మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మాదిగల మెప్పుకోసం ప్రయత్నిస్తున్న సి ఎం రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ఎదుగుదలకు మాదిగలే కారణమని అన్న మాటలు గుర్తుకు చేసుకోవాలని అన్నారు. ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలను అణిచివేయాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని గద్దెదింపే వరకు మా పోరాటం ఆగదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో సబ్బండ వర్గాల కోసం పోరాటం చేసే ఏకైక సంఘం మాదిగ దండోరా అని అలాంటి మాదిగ దండోరా పై ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీకి హెచ్చరించారు రేవంత్ రెడ్డి గారు మొన్న మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చిత్త చిత్తశుద్ధితో ఉన్నామని చెబుతున్నారని మరి 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి ఎందుకు పార్లమెంట్లో బిల్లు పెట్టలేదని కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. గతంలో రేవంత్ రెడ్డి గారు రెడ్డి కులస్తులు మాదిగ దండోరా మందకృష్ణ మాదిగ గారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్న మాటలను గుర్తుకు చేసుకోవాలని అన్నారు అలాంటి సీఎం అయ్యే సరికి మందకృష్ణ మాదిగ గారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మాదిగలకు అవకాశాలు కల్పించామని గొప్పలు చెప్పడం మానుకోవాలని ఐదు శాతం లేని రెడ్డిలకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్ట్ లో జరిగిన వాదనలలో తెలంగాణ రాష్ట్ర తరపున లాయర్ ను పెట్టామని ముఖ్యమంత్రి చెబుతున్నారని మరి ఎవరిని పెట్టారో వారి పేరును బయటపెట్టి తెలంగాణ సమాజానికి తెలిపాలని కోరారు. రాజ్యాంగ బద్ధంగా మాదిగలకు రావలసిందిగా అవకాశాలను హక్కులను కాంగ్రెస్ పార్టీ కాలరాస్తుందని అలాంటి కాంగ్రెస్ పార్టీని ప్రస్తుతం రానున్న ఎంపీ ఎన్నికల్లో మాదిగల సత్తా ఏందో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఇన్చార్జ్ శ్యామ్ మాదిగ, జిల్లా కార్యదర్శి నాగం ప్రదీప్ మాదిగ, మాదిగ మహిళ సమైక్య నాయకురాలు గుముటు పద్మ మాదిగ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు శుద్దపల్లి మార్కు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సంకెపల్లి విప్లవ్, తరుణ్, గణేష్, లింగన్న తదితరులు పాల్గొన్నారు

